చిన్నకథ

గాంధీజీ పెట్టిన భిక్ష!

— రచన —
రాంషా

దగా మొఖాన్ని తగిలించుకొని, అబద్ధాలే ఆడ తానని ప్రమాణం చేసుకొని కోర్టు ఎక్కితెవప్పు ట్నుంచీ నా బ్రతుకులో విశ్రాంతి అనేది లేకుండా పోయింది. ఉత్తప్పుడు కూడా ఒంటరిగా వడుకు కుర్చీలో వడుకొని, పుస్తకాల్లోనో వ్యక్తుల్ని చూస్తూ వాళ్ళ జీవితాల్ని విమర్శించుకొంటూ వాళ్ళతో నా జీవితానుభవాల్ని పోల్చుకొంటూ, నా ఆదర్శాలని మెరుగుపేనుకొంటూ, గోళ్ళు కొరుకుకుంటూ ఏదో కాలక్షేపం చేసేవాణ్ణి.

అలాంటివాణ్ణి రోజువారీగా ఖుద్దున కోర్టువారి సమ్మాధానికి హాజరు కావాలని రావటం ఎంత బాధ!

ఒక ఆదివారం పర్వదినంలా వచ్చింది. అప్పుడే లేచి బద్ధకంగా ఒళ్లు విరుచుకొని, అవు విస్తూ, ఇడ్లీ తిని, కాఫీ త్రాగి, ఏడు గంటలు వింటూనే ఆకాశం కేసీ, మబ్బులకేసీ చూస్తు న్నాను.

వానలగురించీ, వానలు రాక ప్రజలు పడే బాధల గురించీ, వానలో, చూరుకింద జల్లులో కుర్చీమీద ఎదురుకున్నప్పటి సౌఖ్యాన్ని గురించీ, బస్సులు వెడుతూ జల్లే బురదనీళ్ళ హోయల్ని గురించీ, యంత్రపుల్లలో రామరాజ్యాన్ని గురించీ, కమ్యూనిస్టుల నలప గురించీ ఆలోచించుకొంటు న్నాను.

ఎంతలోనో మైనారావు బాలయోగి తవస్సు చేస్తున్నాడు. మాట్లాడడు, కదలడు, మెదలడు, కన్ను సగంమూసి మత్తుగా జోగుతాడు.

చటుక్కున సుబ్బారావు వచ్చివడ్డాడు. ముప్పై రెండులో వచ్చి ఉంటాడేమో! కాల్చిన ఎందిలా తిన్నిన బెడ్డింగ్‌తో వచ్చివడ్డాడు.

దానితో నాకు వళ్లుమంటి ఈ చుట్టాల గురించీ, ఈ స్నేహితుల గురించీ, ఈ బిత్తరుల గురించీ, ఓట్ల గురించీ ఆలోచించాలనుకున్నాను గాని

"రా, రా.....ఏం తే, ఏం తే....కూచో, కూచో....మైనారావ్, మైనారావ్" అంటోంది మైనారావు.

నా తిండిని నా ఇంటివాళ్ళని లెక్కపెట్టిన కాళ్ళపంజాను గురించి ఆలోచించబోతూంటే సుబ్బారావన్నాడు. బెడ్డింగ్ క్రిందపెట్టాలో, లేక వట్టుకొనే వించున్నాడో నాకు సరిగ్గా జ్ఞానకం లేదు.

"నువ్వుకూడా రామదాసు కావన్నావన్న మాట!"

"నాకు నవ్వొచ్చింది. ఈరోజల్లో రామదాసు కావాలంటే మైనారావుకో, రామచిలకనో కష్ట పడి పెంచుకోవ్లేదు; రామరాజ్యంలో ప్రతికుండ టమే చాలు. తమాషాకి "నువ్వు తానీషా వౌదు మనా!" అందామనుకున్నాను కాని ఎందుకో అవలేదు.

ఈ లోపుగా ఖరకు బెడ్డింగ్‌కు కాళ్లవడి (లేక గోడకే కాళ్లవడ్డాడో)" బుద్ధి! కర్మానుసారిణీ." అన్నాడు.

మొత్తానికి అతనికికూడా ఏదో బుద్ధిపుట్టింది. ఐహాళా అదికూడా 'కర్మానుసారిణీ' అయే ఉంటుంది. ఆ మొదలైన వైవార్తా, కర్మాను గురించీ, ప్రారబ్ధాన్ని గురించీ, విధిని గురించీ ఆలోచిద్దామనుకున్నాను గాని ఎందుకో ఆలో చించలేదు.

సుబ్బారావు ఊరుకోలేదు. ఏదో ఆలోచిస్తు న్నాడు. బహుశా ఏమి ఆలోచించనా అని ఆలో చిస్తున్నాడేమో!

ఉండిఉండి గుబిల్లుమని బిర్రలయ్యాడు!

"ఏవిటో, జంకువులుకావీ. ఏకోడులకావీ మనుష్యుడు కావీ—ఏవైనా బందిఖానాలో ఉన్నాయంటే సహించలేను. వాటిని చూడ్డానికే గాదు. వాట్లగురించి ఆలోచించటానికే గాదు. నా ఒళ్లు మండిపోతుంది."

రాజకీయాలు తెలియని సుబ్బారావు ఎవరో ఒకరు జైలులో ఉండక తప్పదనీ, ఎవరో ఒకరు కృంగి కృశించిపోక తప్పదనీ ఎరగడను కుంటాను. జీవితం కఠినంగురమనీ. బుద్ధుడ ప్రాయమనీ, ఎప్పుడో ఒకప్పుడు మానవుడు ఈ బహిశ్చబంధనాల నుంచి విముక్తి పొంది పరమా త్మలో లీనమౌతాడనీ, అందాకా "నా యిష్టం, నాబొందు, నాదేశం" అని మూర్ఖంగా కొట్టు మిట్టాడతాడనీ తెలియదు. ఇహంలో ఏరకం అను భవించక పోవడంలో తిప్పుకుంటా అనుభవించాలని కూడా అతనికి తెలియదు.

సుబ్బారావుకి రాజకీయాలు, వేదాంతం ఎందుకు తెలియవో ఆలోచించా లనుకున్నానుగాని ఎందుకో ఆలోచించలేదు.

"నేను రాజమండ్రిలో ఉన్నప్పుడు పెద్దిగా జైలు సూపర్నెంటుతో స్నేహంకట్టాను. ఒకరాత్రి జైలుకు రమ్మన్నాడు" అన్నాడు.

మంచివనిచేశాను: ఒకపారి సంకెళ్లేసి తీసికెళ్లా ల్సింది నాకో చుట్టంబాధ తప్పదు అనుకున్నాను.

"ఆవేళ ఆకాశం ఎంతో బావుంది. మంచు పీళ్లతో తడిసిన ఆకుల మూర్యకిరణాలలో తళ తళ మెరిసిపోతున్నాయి. ఎర్రకోటలాగుంది జైలు. సింహద్వారందాటి లోపలికెళ్లాను..... ...ఏప్రభుత్వ మైనా తన నిరంకుశత్వాన్ని విడమర్చి చూపింది సంతకాలం జైళ్ళన్నీ ప్రశాంతంగానే ఉంటాయి. కనుక ఇదికూడా ప్రశాంతంగానేఉంది.

"ఎంతకొద్దికాలంలో నాగరికత ఎంత అభివృద్ధి పొందిందోచూడు! నలభై రెండులో దారినపొయ్యే దానయ్యజేబులో మనిషిగుండెపేడేసి కొరడాదెబ్బలు కొట్టేవారు ఇవాళ జైళ్ళల్లో కర్రెలు, చేతుల్లో కత్తులు వడేసి తుపాకీ కాల్పులుచేస్తున్నారు.

"దానికేంగాని ఒక్క విషయం మాత్రం నా హృదయాన్ని తీవ్రంగా కించి వేసింది. దాన్ని ఎప్పటికీ నేను మరచిపోలేను. జంతువో, పక్షో, మానవుడో—ఏ జీవరాశికైనా వాసరే దాన్ని అజన్మాం తమూ బంధిస్తే ఏమవుతుందో నాకు అన్పుడు గాని తెలియలేదు.

"ఒక అజన్మాంత ఖైదీని చూసినూ చూపర్నెం టన్నారు:—ఇతి నిక్కడికొచ్చి ఇప్పటికి సరిగ్గా ఇరవై ఏడేళ్లవుతుంది. యు. పి. లో చారీ చౌరా అనే గ్రామం ఒకటుంది. ఇరవిది ఆఊరే. ఎందొమ్మిది వందల ఇరవై రెండు ఫిబ్రవరి ఒకటనుకుంటాను. గాంధీజీ పన్నుల నిరాకర ణోద్యమాన్ని ప్రారంభించారు. ఈ చారీ చౌరా రైతులు మొట్ట మొదట ఈ ఉద్యమంలో పాల్గొ న్నారు. రైతులు పన్ను లివ్వకుండే పోలీసులు కాల్చారు. దానితో వీళ్ల రెచ్చి పోలీస్ స్టేషన్ కాల్చేశారు. ఆ ఎప్పుడు ఇరవై ఇద్దరు చచ్చిపో యారు. ఎంతమంది నిరాయుధులు చావటంవల్ల ఇంతమంది పోలీసులు చావగిలి గారో ప్రభుత్వం చెప్పలేదు. ఉద్యమం పరిపక్వతకు బస్తోందే గాంధీజీ జారిపొయ్యాడు. ఫిబ్రవరి ఎన్నొందున బార్డోలీలో వర్కింగ్ కమి టీని సమావేశపరచి గాంధీజీ తన ఉద్యమాన్ని ఉపసంహరించుకున్నాడు. అందుకు కృతజ్ఞుడగా గాంధీజీకి ఆరేళ్ళు. ఇతర్లకు ఆ జన్మాంతరమూ శిక్షలుపడ్డాయి. ఇది ఇప్పటికీ అతనికి గాంధీజీ పెట్టిన భిక్షే. అన్నాడు. అందుకనే గాంధీజీ ఆత్మ శాంతికోసం యంత్రపు రైళ్లపే దిగంబర నమ స్కారాలు చేయుచున్నాడు."

సుబ్బారావు ఆగాడు. ఏకో మాట్లాడకపోతే బావుండదనుకొని "పోలీసులకు చంపటానికి రైళ్లె న్నుంది, సామాన్యులకు చంపేయకోటానికి రైళ్లు న్నుంది." అన్నాను. అతను నామాటల్ని విని పించుకొన్నట్టు లేదు. నా యుక్తికి అతను నవ్వాల్సింది. పోగా, అతను మళ్లీ రంధిలోపడ్డాడు.

"అతని గదిలోకి వెళ్లాం. వయస్సు నంభై ఆంతకంటె ఎక్కువలేకపోయినా అరవైదాటినట్టు కనిపించాడు. నడుంవంగి పోయింది. ఒక అస్థి పంజరానికి చర్మం తొడిగినట్టున్నాడు. బుగ్గలు దింపుకుపొయ్యాయి గుండబుడ్డి పెద్దకళ్లు వెనక్కి చూస్తున్నాయి. అతనినున్న నిబట్ట తలమీద దుమ్ము గూడుకట్టుకొంది. మమ్మల్ని చూసి లేచినిల బడ్డాడు. దీర్ఘకాల రోగంతో ఎండిపోయిన పసి పాపలా ఉన్నాడు. పగబేకాంతికి విస్తుపోయిన గుడ్ల గూబలా నిలబడ్డాడు. అతన్ని చూడక పూర్వం మీదపడి పీక నులుముతా డనుకున్నాను. కాని, ఏమిటానమ్రత! చిన్నగా నవ్వాడు. అతని పలక రింపువల్లో జీవంలేదు. ఒక నిరాశ! నిస్పృహ!"

ఆ దృశ్యాన్ని జ్ఞానకం చేసుకొంటూ కాస్సేపు ఆగాడు. అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అతని కంఠం గద్గదకమైపోయింది. ఎంబరంలో మైనా రావు తిండిలోపడింది.

"గోడమీద బొగ్గుతో వ్రాశాడు: "పరిత్రాణాయ సాధూనాం, వినాశాయచ దుష్కృతాం" ఎంత ధర్మదీక్ష అతనికి. మానవుడు మానవత్వాన్ని తెలుసుకోవటమే ఒక మహాపరాధం కాబోలు! అందుకేనా సుమారు రెండువుత్సరాలుగా కమ్యూ నిస్టులూ జైలులో మగ్గుతోంది?

అతను మళ్లీ విజృంభించాడు. ఈలోగా కమ్యూ నిస్టుల్ని గురించీ, మన కొత్త ఇంజెన్ల గురించీ, రాబందు విమానాన్ని కీళ్లూడటం గురించీ ఆలో చిద్దా మనుకున్నాను. కాని ఎందుకో ఆలోచిం చబుద్ధవలేదు. ఆలోచించటంవల్ల మనుష్యుడు పాడొతాడని మాత్రం ఆలోచిందాను.

"అతని పక్కనా మూలపడింది ఒకాంకా దుమ్ము ఒకపక్క పేర్చిన పుంటుంది. ఆ దుమ్ము నేలంగా ఆ గదిలోదేరాదు. అతని శరీరం ఆ దుమ్ము కొట్టిన గదిలో పిడతణానికి కీళిస్తూ దుమ్మును విసర్జించుచూ ఉంటుంది. అతనింకు మట్టిలో కలిసిపోయే రోజులు దగ్గరకొచ్చాయి గావును!"

అతను మళ్లీ నిట్టూర్చాడు. శాంతిభద్రతలు ఎంత దారుణమైనవో అతనికితెలియదనుకున్నాను.

చేతుల్ని తోశిందాడు. ఆ సమయంలో, అతనితో మానవత్వం మూర్తీభవించింది, కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. అతని ధార్యాన్తెడ్డాడు జ్ఞానం ఎచ్చారు గావును!

"మానవుడికి స్వతంత్రం ఎంత అవసరమో ఇంతకుపూర్వం నాకు సరిగా అర్థంకాలేదు. ఇద రులకీ మనకీ మధ్యనున్న సంబంధాలకి నిజమైన అర్థమే మి టో నాకింతవరకూ తెలియలేదు. ఇరవైఏడు సంవత్సరాలు చిత్రంచేసినా అతనికా జ్ఞానకాలు పోలేదా? చిత్రల్లో నాటిన మొక్కలా ఉన్నాడే!"

సుబ్బారావు ఆగి, ఒక్కక్షణం అటూ ఇటూ తిరిగి "మానవుడు నిజంగా ఎంత గొప్పవాడో, ఎంత సహనం అతనిలో ఉందో! అతని ప్రపంచ మంతా ఎనిమిదడుగుల పొడుగూ, ఆరడుగుల వెడల్పూను. అందులో ఇరవై ఏడేళ్లు—ఒక్క దుంచెలుక కూడా ఎలకరించే దిక్కులేక—గడి పాడు. ఎలా గడిపాడు? ఏ ఆశతో బ్రతికేడు? ఎందుకు ఇంకా ప్రాణాల్ని నిలబెట్టుకున్నాడు?

"గోడకి ఇంకో మూల ఒక మనిషొగ్గుతో ఒక ఆడదాని బొమ్మగీశాడు. ఆ జ్ఞానకమేకాబోలు అతన్ని ఇన్నాళ్లూ ఇలా కృంగి కృశించేలావేసింది "ఏ భార్యా!" అని అడిగాను. అతను నవ్వి ఊరుకొన్నాడు. ఆ నవ్వే వినిఉంటే బంకానుకుడు కూడా వెక్కివెక్కి ఏడ్చేవాడే.

"చెట్లు, పక్షులు, నీలాకాశం, ప్రవహించే నదీ జలాలు, పువ్వులు—తాను దూరమై పేటికోసం పరితపిస్తున్నాడో అన్నిట్ని ఆ బొమ్మకింద చిత్రించాడు: ఆ బొమ్మ ని ఎన్నోళ్లు శపించేవి. ఎన్నివందలసార్లు సరిదిద్ది గీశాడో: అదే అతని ఉత్తమ కళాఖండం. అదే అతని ప్రాణంకూడా.

"అవును అతనీ అజన్మాంతనర కాన్ని ఇరవై ఏడేళ్లు అనుభవించాడు. దేనికోసం? తనసమాజం కోసం. దాని భవిష్యత్తుకోసం. దాని విమోచనం అకాంక్షకొన్నాయి. నేను నా జీవితాంతం అశ్రువు కోసంపువ్వుల పరిమళాలనీ, అందమైన దృశ్యాలనీ మరచిపోలేను. ఎంతమోరవరకాన్ని అతను అనుభవిస్తున్నాడో? ఎంత ఒంటరితనాన్ని, నిశ్శబ్ద తనీ అనుభవిస్తున్నాడో? ఎంత ఒంటరితనాన్నీ నిశ్శబ్దతనీ అనుభవిందాడో!.... బైబ ఉండి ఎన్ని ధర్మఎన్నాలన్న వర్ణించవచ్చు."

సుబ్బారావు మాట్లాడలేదు. మైనారావుకూడా మాట్లాడలేదు. నేనూ మాట్లాడలేదు.

(ఆధారం—గార్ల్‌వర్డ్ కథ)



అమెరికాలో ప్రఖ్యాతిగాంచిన వెస్లి మెమోరియల్ ఆసుపత్రి. చికాగొలో వున్నది. 20 అంతస్తులుగల ఈ భవనంలో 15,000 మంది రోగులకు మంచాలున్నవి. ఆ రోగులను సందర్శించడానికి వచ్చేవారు ఎంతగా వుంటారో ఈ చిత్రంలో కనబడుతున్న కార్లనుబట్టి ఊహించవచ్చు

విజ్ఞానదీపిక

శాస్త్రం-మానవుడు

ప్రకృతి ప్రదర్శించు సమస్యలలో విశ్వ రహస్యా న్వేషణ మహత్తర మయినదని ఒక మహా శయుడు మనవిచేసియున్నాడు.

మానవునికి అనాదినుండియు ఎఱుకలోనున్న విషయములన్నియు విజ్ఞాన మనందగును. అట్టి విజ్ఞాన సర్వస్వమే "శాస్త్రము" అది ప్రకృతి వంతయు వ్యాపించియున్నది. శాస్త్రమనగా ప్రయో గములలోని ఫలితములుమాత్రమే అనుకొనరాదు. అది ఒక నియమావళి ననుసరించి జరుగు పనుల సంపుట. పదార్థ సంచయము తమ వ్యవహారము లలో ఆ నియమముల ననుసరించుటకు చూసి మానవుడు దాని నేర్చికొనవలసియున్నది. శాస్త్ర దృష్టిలో ప్రకృతియంతయు సమమే! ఏతత్ మయిన వినుం. ఆ వినుం కాగీతిలో నొక క్రమబద్ధ మైన పద్ధతి మనకు గోచరించును. అనేక రాగ ములసమ్మేళన మలోకి నూత్నరాగమును సృష్టిం చును. ఆ రాగమునుపట్టి వినంది పైనాలపింప వచ్చునదా! అట్లే ఈ విశ్వవినుంచిలోగలపదార్థ సంచయములు తమ కార్య ప్రతి కార్యముల పాటించు సూత్రజలమును గ్రహించి, క్రొత్త గానధ్వనించు పదార్థలక్షణముల నెరుంగుట యే శాస్త్రము ఎరమోద్దేశ్యము. ఈ నూత్న పదార్థములు మఱల ఇంకొక శ్రేణిని సృష్టించును. ఇట్లే ఈ పదార్థసృష్టి, అనంతము, అఖండమును నిత్యస న్మయమలైన విషయములే ఈ శాస్త్రమునకు పునా దులు. ఈ పునాదులెంత సత్యములైన శాస్త్రమంత సమర్థమగును. అనుక్షణమును మనమెఱ్ఱలకు గ్రహణేంద్రియ మూలమున ఎన్నో సంగతులను తెలుసుకొను చున్నాముగదా! ఈ విషయములే మనకు జ్ఞానకమున్న పుడు "ప్రత్యేక విజ్ఞానము"గా పరిగణింపబడు చున్నవి. మనకు తెలిసిన సంగతి మరొకరికి మనముచెప్పిన గాని తెలియదు. కాని వానిని లిఖితరూపమున ప్రకటించి నపుడు అవి శాశ్వతములై తరతరము లకు నిలచియుండును. మనము చూసి, గ్రాసిన సంగతిని మరివొక చోట చూసి నపుడు గాని, చేసినపుడుగాని దాని నిజస్వరూపము నిర్ధారిత మగును అట్లు పదార్థముల కార్యప్రతికార్యముల సత్యమును బాపింపబడి నపుడవన్నియు కూడిమన నాగరికతా సర్వస్వముగా ఏర్పడుచున్నది.

కాని అది శాస్త్రమనుటకు వీలులేదు. ఈ సర్వస్వములోగల వివిధ విషయములలోని సామా న్యమును, విభేదములను విస్పష్టముచేసి, పుని: క్రోడీకరించినపుడు శాస్త్రము సమావిర్భవించు చున్నది. దుర్వేద్యముగా గనుపించు నాకి మహా పర్వతమును బద్దలుకొట్టి చిన్న చిన్నదొలగుదలుగా ఏర్పరుచుటయే శాస్త్రము ముఖ్యోద్దేశమనవచ్చును. ఈ వని యేమంత సామాన్యమా? ఈ క్రోడీకరణ విభాగీకరణములకు, ఈ విభాగముల పరస్పర సంబంధ బాంధవ్యముల నెఱుంగుటకు శాస్త్ర పరిశోధన యావశ్యకము.

అందులకుగాను ఎప్పుడో పూర్వమానవుడు విజ్ఞానరూపమున మన కందజేసిన విషయముల నిజానిజములను ముందుగా నిర్ణయింపవలసి యున్నది. పూర్వకాలములో శాస్త్రముగా పరిగ ణింపబడిన విజ్ఞానములో చాలవరకు ఈ పరీక్ష కాగమిచే నివ్వలమైపోయినది. ఒక సంగతిలో మూడవగు విశ్వాసముంచుట పరిపాటియై ఉండేది కాని ఒక్కొక్కప్పుడు ఆ మూఢవిశ్వాసమే సత్యముగా పరిణమించెడిది. కనుకనే, కల్పనకన్న సత్యమే "గమ్మత్తు" గానుండును: మన పూర్వులలోని లోపమేమనిన-ఈ విషయ ముల సత్యమును పరిశీలించుటకు కుతూహలము లేకుండుటయే! "విన్నన్ని చెప్పినదేవేద" మనుట వారి మన స్తత్వము. అది శాస్త్ర చర్చలో సాగదు.

నవీనకాలములో ఏ విషయమైనను అంగీక రించుటకు పూర్వము "ప్రయోగ" పద్ధతిలో ఆవేక పరీక్షలకు గురిఅగును. ప్రయోగమనునది శాస్త్రమున నభివృద్ధి సరచుటకు మంచి చేయుంతయని చెప్పవచ్చును. ఏదేని విషయము "గోదర"మగును. ఒక్కొక్కప్పుడు దాలా విష యములు అంతర్మిళితములై ముఖ్య విషయము లైనవి. గోచరములు కానప్పుడు, ప్రయోగ మూలమున అముఖ్యమైన వాటిని తొలగించ వచ్చును. ఉన్నదున్నట్లుగా ప్రకృతిలో (నైసర్గిక ముగా) గోచరించు విషయములకన్న ఇతరములు సుప్రాధ్యములని ఈ కొనున్నట్లో-శాస్త్రమునకు కాళ్లు చేయుట చల్లబడినట్లే! నిజద్ద (శాసిత పరిస్థితులలో) విషయము స్వభావ విశ్లేషణము కావింపంగలిగినదే శాస్త్రము ప్రవర్తమానమగు చున్నట్లు గుర్తు. చలనము—అభివృద్ధి ఈ రెండే సజీవతకు ప్రమాణములు!

విషయ పుంజము లేనటివైనను, ఎప్పటికై నను ప్రయోగ రూపమున సాధ్యములని నిరూపిం బడినప్పుడు శాస్త్ర సమ్మతములని అంగీకరింతుము. ఉదాహరణగా.

నిప్పులో కాలుపెట్టుట—ప్రయోగము.

వ్రేలుకాలునని ఎఱుంగుట-గోచరమైన సంగతి (దృష్టము)

(ఇందులోని ప్రయోగమునకును, మంత్ర శాస్త్రం లోని ప్రయోగము (చేతబడి) నకును ఏ సంబంధ మునులేదు! ఉన్నది అక్షర సామ్యము మాత్రమే.)

ఏదేని విషయముల సమాహారము విజ్ఞాన మను బడుము కాని శాస్త్రముకాదు. ఈ విషయముల పరస్పర సంబంధబాంధవ్యముల నిర్ణయించి భావ్య ములైన వాని నూహించి సిద్ధాంత ప్రాయములు జేయుటయే శాస్త్రము విధానము అనగా, 'సామాన్య మాత్రములేనుగాని, విపులీకరణములను గాని, ప్రతి పాదించుట.

శాస్త్రము ప్రధానాశయము ఒక సంగతిని విశదీ కరించుట మాత్రమేయని ప్రజల యభిప్రాయము కాని, ఈ "విశదికరణ" లన్నియు అందరును గమనించు సంగతులను అరటిపండు వొలిచినట్లు విప్పిచెప్పుట కంటె ఎక్కువేమియు జేయ లేవు. ఈ "శాస్త్రము" ఎన్నినుండి వలన ఒక విషయము గత చరిత్ర కాని, అది జరుగు పరిస్థితుల గురించి కాని తెలియనగును.

ఒక సంఘటనకు అంతకుముందు జరిగిన సంఘటన యొక్క హేతు భూతమని నిరూపించి విస్పష్టము చేయుట శాస్త్ర పద్ధతి. ఇదే ప్రతికార్యా మునకు ఒక కారణము ఉన్నదనుట. ప్రతికారణమును ముఖ్యోక్త పూర్వ కార్యమునకు పరిణా మము. అందుకని గొలుసు కిందులో యుండును. కాని మానవుని పరిమితమైన యోచనాశక్తికి ఈ బహుళా భావ్యమైన విశ్వములో సత్య స్వరూపము నెరుంగుట చాల దుర్గమముగా గన్పిస్తు న్నది.

ఎంత కుశలమైనను, మానవునిబుద్ధి, ఎన్నో సంగతులను తా నాకర్షించునపుడు, వాని పరస్పర సంబంధ ధర్మముల నెన్నరించి, ఒక సామాన్య సూత్రమును వానిని బంధించి గుర్తుము చేయును నిత్యము దృశ్యమానములయిన సంఘటనల కార ణముల నిర్ణయించుటలో మన బుద్ధికి కొన్నిసూచా న్యములు గోచరించును. వెనువెంటనే ఒకఊహను బంధమైన సిద్ధాంతము వెల్వడును దీని ననుసరించి ఒక ప్రత్యేక పరిస్థితుల సంక్రమణములో నుత్ప న్నములగు ఫలితములను నిర్ణయింప వచ్చును. పర్యవసానమునుండి మూలకోసు అగతివని అన హాయ చర్యకు భిన్నము నూహించుటలో కష్టమే మున్నది?

ఈ ఊహను బంధసిద్ధాంతములు సత్యతత్త్వము నెఱుంగుటకు పరికరములు మాత్రమే.

ప్రపంచములో సంఘటనల అర్థము నెరుంగ దలచిన బుద్ధికుశలుడు అడ్డదిడ్డములైన ఊహలకు తావీయడు వీలయినంతవరకు తన యంతరాత్మ ప్రబోధమునే విశ్వసించును. ఆ విశ్వాసము ననుస రించియే ప్రయోగములను నిర్ణయించికొనును. ఇట్లే అంతఃప్రబోధము వలన నేర్పడిన ఊహాను బంధ సిద్ధాంతములు — అవి నిజములైనచో — ఏదేని సందర్భములో ఫలితముల గురించి శోస్యము చెప్పవలెను. ప్రయోగము మూలమున ఆ శోస్య మును పరీక్షింపవలయును. ఫలితములు శోస్యము నకు వ్యతిరేకములైన — శోస్యమును, దానినిజెప్పిన యూహలను సత్యదూరములని త్యజింపవలెను. వెంటనే ఒక క్రొత్తదానిని తయారుచేయవలెను. ఆ శోస్యము యొక్క సత్య స్వరూపము ఫలితానుగుణమైనచో. మొదటి యూహాయే సిద్ధాంతమగుచున్నది.

ఈ సిద్ధాంతము శాస్త్రము ముఖ్యాంగములలో ఒకటి. ఈ సిద్ధాంతముకూడ భావి సంధాన్యములైన(కార్యములు) సంఘటనలని ఫలితములకును కూడ (కానించునది) ప్రయుక్తమగునేగో, దానిని పూర్తిగా త్రోసివేయుటగాని. మార్చుటకాని జరుగు వలెను. అట్లుకాక, ప్రతి నూత్న సంఘటనయు ఒక సిద్ధాంతపు పరిణామముగా నేర్పడినచో, ఆ సిద్ధాంతమే ముఖ్యమాత్రముగా గాని. శాసనముగా గాని పరిణమిస్తును అట్లు ఏర్పడిన శాసనముల సంపుటియే "శాస్త్రము".

అప్పుడప్పుడు, అచ్చటచ్చట జరుగు విషయ పుంజములను ఒక "శాస్త్రము"గా నేర్పరించుటకు ఊహానుయాయము లయిన సిద్ధాంతముల తయారు చేసి, వాని నిజమును పరీక్షించి ప్రయోగ మూల మున నిర్ధరించి, వానికి శాసనరూపము నొసంగి పలసి యున్నది. జరిగినదానికి కార్యకారణ సమ న్వయము చేసిన యూహయే, ప్రయోగ సాధ్యమై పరీక్షకు తాళి, సిద్ధాంత మగుచున్నది. అస్పష్టము లై నూతన సంగతులను, ప్రయోగ పరీక్షలను పీగి పోక, తన సత్యస్వరూపమును చిరస్థాయిగా జేసి కొనిన సిద్ధాంతమే శాసనమై విరాజిల్లుచున్నది.

సామాన్యమాత్ర సమన్వితమై, పరస్పర గుణ సంయత ఫలయుత పరస్పరములైన అవ యవములు కలిగి, క్రమబద్ధమైన విజ్ఞాన స్వరూ పమే శాస్త్రము.

(1) దృశ్యమానమును పరిశీలించి, నిజము నావ రించినతెరను తొలగించుటకును ప్రయోగముల పన్నుటయు.

(2) ఈ ప్రయోగ లబ్ధములైన సంగతుల పరస్పర సంబంధ దేహములనిర్ణయించుటయు.

(3) ఈ సంగతుల సమ్మేళనపై గుది గ్రుచ్చు టకుగా ఊహా సిద్ధాంతముల నేర్పరచుటయు.

(4) ఈ ఊహా సిద్ధాంతములను ప్రయోగముల మూలమున పరీక్షించి, తత్ఫలితములైనచో వీని నుండి సిద్ధాంతములను; శాసనములను తయారు చేయుటయు, అని శాస్త్రరీత్యా నిరూపింపవచ్చు

ఈ విధముగా ఎండ్లతరబడిగా గుమిగూడి ఏర్పడిన మానవుని శాస్త్ర విజ్ఞానము మహా సముద్ర ప్రాయమై ఒకనిబుద్ధికిని దురవగాహ మగు దుస్తరమును అయిపోయినది. మానవుని బుద్ధి పరిమితమగుటచే, శాస్త్రమును కొన్ని భాగలుగా విడదీసి, అధ్యయించి, పరిశోధింపవలసిన అవసర మేర్పడినది. ఈ భాగలు లేక విభాగములు మానవ కల్పితములే! ప్రాయిస్ చేసిన వెంటనే "శాస్త్ర విభాగములు ఒక మహావ్యక్తిను శాఖల వంటివి. ఈ శాఖలన్నియు వృక్షమూలమున ఒకటిగా గలియుచున్నవి.

పాచిపెంట గ్రామంలో బియ్యం బస్తా 118 రూపాయిలా?

పాచిపెంట, మే 24—

"పాచిపెంట గ్రామంలో బియ్యంబస్తా 118 రూపాయల చొప్పున అమ్ముతున్నారు. మూడు రోజులనుంచి ఈ గ్రామంలో వందలకొంది కుటుం బాలు పస్తుంటున్నారు." అని విట్నాయక్ సూర్య నారాయణ(దేశపేక్)గారు వ్రాస్తున్నారు.

ట్రాక్టర్ల కిరాయిరేట్లు

హెచ్చుచేస్తూ ప్రభుత్వంఉత్తరువులు

మద్రాసు, మే 26—

బంజరు భూములను సాగుచెయ్యడం నిమిత్తం రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం ధనసహాయం చేస్తూ వచ్చింది. ఇందుకు సంబంధించిన నియమ నిబంధనలను ఢిల్లీ ఇటీవలనే సవరించినందున ట్రాక్టర్లలో భూములను దున్నడానికి లోగడ చేయ బడుతున్న అధికవసహాయం నిలిచిపోయింది.

ఆ కారణంవల్లనూ, ట్రాక్టర్ల వినియోగం నానాటికీ హెచ్చిపోతున్నందు వల్లనూ ఇకమీదట రైతులవద్ద ట్రాక్టర్ కిరాయిరేట్లను పూర్తిగా వసూలుచేసి బంజరు భూములను సాగుచేయడానికై తలపెట్టబడిన ప్రణాళికలను వ్యయంపోషకం చెయ్యాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. ట్రాక్టర్లకిరాయి రేట్లను క్రిందిపిధంగా హెచ్చిస్తూ ఉత్తరువులు జారీచేసిందికూడా. పూర్వం రేట్లు బ్రాకెట్లలో తెల్పబడినవి.

ఏట్రాక్టర్‌తో దున్నినా—ఎకరానికి 10 రూపా యలు (ఐదురూపాయలు.)

బోదెలు దున్నడానికి—ఎకరానికి ఐదురూపా యలు (మూడురూపాయలు)

టిడి 7 కరవు బుల్‌డాజర్లతో చదును చెయ్య డానికి—గంటకు 12 రూపాయలు (రెండు రూపాయలు)

డి 6, టిడి 14 రకపు బుల్‌డాజర్లతో చదును చెయ్యడానికి—గంటకు 10 రూపాయలు (ఎదు రూపాయలు)

టిడి 9, టిడి 6, టి 6 రకపు బుల్‌డాజర్లతో చదును చెయ్యడానికి—గంటకు ఎనిమిది రూపా యలు (ఏడురూపాయలు)

డి 4 కరవు బుల్‌డాజర్లతో చదును చెయ్య డానికి—గంటకు ఎనిమిది రూపాయలు (ఐదు రూపాయలు)

1950 జూన్ ఒకటవ తేదీనుంచి ఈ కొత్త రేట్లు అమలులోకి వస్తాయి.

మరి 31 ట్రాక్టర్లను ఖరీదు చేయడానికి నిర్ణయం

వ్యవసాయ సామగ్రి వినియోగం మన్నగు విషయాలలో ప్రభుత్వానికి సలహా యిచ్చే సంఘం నేడు యిక్కడ సమావేశమై 31 ట్రాక్టర్లను 500 ఎల్‌క్ట్రిక్ మోటారు పంపుసెట్లను డాడాపు 1000 ఆయిల్ ఇంజన్‌లను ఖరీదుచేయడానికి సమ్మతిం చింది. ఇవి రైతులకు అద్దెకుకాని కొన్ని దపాలపై కిరాయి చెల్లించే పద్ధతిలో శాశ్వతంగా కాని ఇవ్వ బడుతాయి. సలహా సంఘం అభిప్రాయాలతో ప్రభు త్వం ఏకీభవించినట్లయితే ఈ యంత్ర సామగ్రి వెంటనే క్రయం చేయబడుతుంది.

నేటి ఉదయం జరిగిన ఈ సమావేశానికి సివిల్ సప్లయిస్ కమిషనర్, సలహా సంఘ ధ్యక్షులు అయిన శ్రీ వి. ఎస్ హెచ్మాడీ అధ్యక్షత వహించారు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఏ. ఆర్ వెంకటాచార్య, వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ బి. యమ్ లక్ష్మీపతి, మిగిలిన సలహాసంఘసభ్యులు హాజరైనారు.

కలకత్తా, మే 25—

అస్సాం గవర్నర్‌గా నియమింపబడిన శ్రీ జయరామ్‌దాస్ దౌలతరాం నేడు నియామంలో షిల్లాంగ్ వెళ్లతూ ఇక్కడికి వచ్చారు. ఆయన రేపు గౌహతికివెళ్లి గవర్నర్ పదవిని స్వీకరిస్తారు.

కమలాంజనము
జలుబులకు
కమలాంజనము జలుబులు నివారించుటలోఇది అమోఘమైనది.
దమంగోలకొండ
అనకాపల్లి, M.S.M.

కొక్కోకము
24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు. 1-8-0, పోస్టుఖర్చులు అ. 6 రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. జైహింద్ బుక్ డిపో. అడజాపల మెదలియీది. 28 టిటు మద్రాసు.

కుష్ఠు-బొల్లి
మొదలగు సమస్త చర్మ సుఖవ్యాధులకు చికిత్సగ్రాంథం
రు. 1,000 లు. బహుమానం.
మా అసాధ్యకుష్ఠురోగనివారణ గుణములేదని ఋజువుచేయువారికి
వివరములకు కేట్లాగుచితము
జయరామ్ అండ్ కో. (రజిస్టర్డ్)
పసలపూడి.
రామచంద్రపురంతో॥
మా॥ గో॥ జిల్లా

మావద్ద జ్యోతి రహట్లు, జ్యోతి చెరకు గానుగులు, జ్యోతి పొగాకు బేరలు, షెల్లర్లు, చమురు రాట్నములు, పిట్టరు ప్రెస్సులు, పప్పురాట్నములు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి.
కావలసినవారు తుదిగువ అడ్రసుకు వ్ర